



మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 4 | నవంబర్ | 2026 | పేజీలు 8 | www.manamepaper.com

గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు
ఎయిమ్స్ కృషి అభినందనీయం

గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఎయిమ్స్ బీబీనగర్ చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ఎయిమ్స్ బీబీనగర్‌లోని అకడమిక్ బ్లాక్ ఎంఈయూ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

మారుమూల ప్రాంతాలకు టెలీహెల్త్ సేవలను విస్తరించాలి

ములుగు జిల్లాలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలి

గిరిజన మహిళలు, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి

బీబీనగర్, నవంబర్ 3, (మనం న్యూస్) : ఈ సందర్భంగా ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్ మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం డీన్లు, సీనియర్ ప్రొఫెసర్లతో నిర్వహించిన సమావేశంలో ఎయిమ్స్ చేపట్టిన గిరిజన ఆరోగ్య కార్యక్రమాలపై

- మిగతా 2లో..

మురసు తుఫాన్ ఎఫెక్ట్
పేట జిల్లాకు భారీ వర్ష సూచన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు

ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



మురసు తుఫాన్ ప్రభావంతో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్లలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు.

సూర్యాపేట నవంబర్ 03 (మనం ప్రతినిధి) అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అధికారుల సూచనలను అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజు, డిపిఓ యాదగిరి, డిఎస్ఓ మోహనబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి ఉర్సుకు వేళాయె..

దర్గా వద్ద ఏర్పాట్లు

6న గంధం ఊరేగింపు.. 7న చిరాగ్

మతసామరస్యానికి ప్రతీకగా ఉత్సవాలు

తరలిరానున్న వేలాది మంది భక్తులు

జాజిరెడ్డిగూడెం, నవంబరు 03(మనం న్యూస్) : మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న అర్వపల్లి దర్గా ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అర్వపల్లి

- మిగతా 2లో..



గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు ఎయిమ్స్ కృషి అభినందనీయం

మొదటి పేజీ తరువాయి



చర్చించారు. డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ములుగు జిల్లా, ముఖ్యంగా ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ రిసోర్స్ సెంటర్ ఫర్ ట్రైబల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మీలీ పాండా తెలంగాణలో గిరిజనుల సంక్షేమం కోసం నిర్వహించిన వైద్య శిబిరాలు, పరిశోధనలు, టెలీమెడిసిన్ సేవలు, విద్యా కార్యక్రమాలు, కెరీర్ కౌన్సెలింగ్, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో నిర్వహించిన సమగ్ర మెగా వైద్య శిబిరం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, మారుమూల ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు టెలీహెల్త్ సేవలను మరింత విస్తరించి, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సలహాలు, చికిత్స అందించాలని సూచించారు. తన వ్యక్తిగత జీవిత ప్రయాణాన్ని ప్రస్తావించిన మంత్రి సీతక్క. ఆదివాసీ మహిళగా ఎదుర్కొన్న సవాళ్లను అధిగమిస్తూ న్యాయవాదిగా, ఎమ్మెల్యేగా, ప్రజాజీవితంలోని వివిధ బాధ్యతలు నిర్వహించి నేడు మంత్రిగా ఎదిగిన ప్రయాణాన్ని వివరించారు. ఈ సందర్భంగా "ూాఒఱుఅఎవఒ ఒఱుశ్రీశ్రీష్ట-ఱ్ఘుతీవ ూాఒర్‌వఎ అఅ వీబశ్రీబస్త్రబ" పేరుతో రూపొందించిన ప్రత్యేక మ్యాగజైన్‌తో పాటు ములుగు జిల్లా సమగ్ర గిరిజన ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, ప్రాజెక్టు పోర్ట్‌ఫోలియోను మంత్రి ఆవిష్కరించారు. వైద్య శిబిరంలో సేవలందించిన వాలంటీర్లను సత్కరించి, వారి సేవలను అభినందించారు. ములుగు జిల్లాతో పాటు వైద్య సేవలు అంతంత మాత్రంగా ఉన్న ఇతర గిరిజన ప్రాంతాల్లోనూ మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని ఎయిమ్స్ బీబీనగర్‌ను కోరారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిమ్స్ బీబీనగర్ సహకారంతో ములుగు జిల్లాలో శాటిలైట్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. డాక్టర్ రాహుల్ నారంగ్ మాట్లాడుతూ సరైన సమయంలో వైద్యం అందక ఏ మహిళ, చిన్నారి ప్రాణాలు కోల్పోకూడదని, ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు చేరేలా ప్రభుత్వ శాఖలు, వైద్య సంస్థలు, ప్రజా భాగస్వామ్యంతో సమన్వయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య అవగాహన పెంపు, మహిళలు, చిన్నారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది.

పెబ్బేరులో న్యాయమే గెలిచింది!

అక్రమ కేసును కొట్టివేస్తూ కోర్టు తీర్పు



వనపర్తి, నవంబర్ 04 (మనం ప్రతినిధి): బాధితుల పక్షాన నిలబడి పోరాడిన నాయకులపై పెట్టిన కేసులో న్యాయమే గెలిచింది. గత మూడు సంవత్సరాల క్రితం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని వనపర్తి రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు భరోసా కల్పించి వారికి న్యాయం చేయాలని బాధితుల తరఫున నిలబడి నిలదీసినందుకు గత పాలక బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం అక్రమంగా కాంగ్రెస్ నాయకులు 14 మందిపై నమోదు చేసిన కేసును మంగళవారం వనపర్తి సెషన్స్ కోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. 174 Cr Pc U/C 341, 290 A/W 34, IPC పలు సెక్షన్ల క్రింద వీణ షకీల్, వీణ షబీర్, రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మొగిలి సత్యా రెడ్డి, గంధం రంజిత్ కుమార్, వెంకట్ రాములు యాదవ్, గంధం రాజశేఖర్, బురమోని రాములు యాదవ్, వినయ్ కుమార్, గంధం సునీల్ కుమార్, ూా. సాయి గౌడ్, ఎల్లస్వామి, సిద్ది అశోక్, అలివేలమ్మపై నమోదైన అక్రమ కేసును న్యాయస్థానం కొట్టివేయడంతో కాంగ్రెస్ నాయకులకు ఊరట లభించింది. ఈ కేసుకు న్యాయవాదులుగా ఉన్న అడ్వకేట్లు తిరుపతయ్య, త్రినాథ్ లకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టాలి

తిరుమలగిరి నవంబర్ 03 (మనం న్యూస్).రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న సంఘాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఎస్ ఐ ఆర్ లు సాకుగా వాడుకుంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లా శ్రీలత రెడ్డి అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో భాజాపా కార్యాలయంలో జరిగిన మేధావుల సదస్సులో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎస్ ఐ ఆర్ పై అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో లేని పోనీ ఆలోచనలు కలిగించి విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దీనిని తిప్పి కొట్టడానికి మేధావులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. కేంద్రంలో గత 12 సంవత్సరాలుగా నిర్విరామంగా ఏ ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా సమగ్రమంతమైన పరిపాలన చేస్తున్న ఎన్డీఏ కూటమిలోని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి వారిపై అక్కసు వెళ్లగక్కుతూ కాంగ్రెస్ ప్రతిపక్షాలు ఇతర కూటమిలోని సంతృప్తి చెందుతున్నారని అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమిపై ఏ అవినీతి ఆరోపణ చేయాలో అర్థం కాక ఏ విధమైన సాక్షాలు లేని ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పట్టుకున్నారని హేళన చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి దేశంలో ఉగ్రవాదాన్ని నక్సలి నిజాన్ని అంతమందించి ప్రశాంతమైన పరిపాలన చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రస్తుతం ఉన్న విధానముపై ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే మేధావులు ఖండించాలని అందుకు అవసరమైన రీతిలో నచ్చ చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బండ్ల పెళ్లి పాండురంగ చారి, కంచర్ల నరసింహారెడ్డి,సాయి రెడ్డి మేడబోయిన యాదగిరి వంగూరి రమేష్, తుంగతుర్తి నియోజకవర్గ శీ నుండి న్యాయవాదులు, డాక్టర్లు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు 300 మంది పాల్గొన్నారు.



అర్వపల్లి ఉర్సుకు వేళాయె..

మొదటి పేజీ తరువాయి

శివారులోని పర్వత శ్రేణుల మధ్య కొలువైన హజ్రత్ సయ్యద్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా వద్ద వచ్చే నెల 6, 7 తేదీల్లో ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి వక్ఫ్ బోర్డు రాష్ట్ర, జిల్లా అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్యారోగ్య, పోలీసు శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

6న గంధం ఊరేగింపు

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 6న అర్వపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి గంధం ఊరేగింపు వైభవంగా ప్రారంభం కానుంది. రాత్రి దర్గా వద్ద ప్రత్యేక ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నారు. 7న బాబా సన్నిధిలో భక్తిశ్రద్ధలతో దీపారాధన (చిరాగ్) కార్యక్రమం జరగనుంది. ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. ముస్లింలతో పాటు హిందువులు సైతం పెద్ద సంఖ్యలో హాజరై బాబాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడి ప్రత్యేకత. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారి-365 నుంచి దర్గాకు వెళ్లే రహదారిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వక్ఫ్ బోర్డు రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ అమీర్ అహ్మద్, జిల్లా ఇన్‌స్పెక్టర్ దస్తగిరి తెలిపారు.

నాంపల్లి మండలంలో విషాదం

సంతాపం తెలిపిన మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



నాంపల్లి, నవంబర్ 3 (మనం న్యూస్) : నాంపల్లి మండల పరిధిలోని చిట్టెంపాడు గ్రామానికి చెందిన బలుసుల భాగ్యమ్మ మరియు పెద్దాపురం గ్రామానికి చెందిన కడారి ముత్తమ్మ మృతి చెందడం పట్ల మండల మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయా కుటుంబాల సభ్యులను నేరుగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే, మునుగోడు నియోజకవర్గ బీసీ సంఘ నాయకుడు సుదనబోయిన పర్వతాలు యాదవ్ కడారి ముత్తమ్మ భర్త వెంకటయ్యకు రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల శివారెడ్డి, నాంపల్లి గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, చిట్టెంపాడు మాజీ సర్పంచ్ చంద్రమౌళి, మహమ్మదాపురం మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, గెల్వాల్ రెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, పెద్దాపురం దేవాలయ చైర్మన్ మేకల వేణు రెడ్డి, సర్దార్ నాయక్, బుషిపాక అరుణ, హనుమంతు నాయక్, జల్లెల లింగయ్య, నాంపల్లి శంకర్, కడారి గణేష్ తౌర్య, వంశీ నాయక్, జల్లెల వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.



తుఫాను హెచ్చరికతో నేడు పేట మార్కెట్ కు సెలవు

సూర్యాపేట టౌన్, నవంబర్ 03, మనం న్యూస్: మురసు తుఫాను వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కారణంగా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉండంతో నేడు (బుధవారం) సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డునకు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, కార్యదర్శి ఫసియోద్దిన్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకురావొద్దని, ఈ విషయమై కమిషన్ దారులందరికీ తెలియజేయడం జరిగిందని, ఎవరైనా కమిషన్ దారులు ఉద్దేశపూర్వకంగా సరుకులు తెప్పించి మార్కెట్ కమిటీ కార్యకలాపాలకు అంతరాయం కలిగించిన ఎడల తగు చర్యలు తీసుకోవడంతో పాటు వారి వివరాలను ఈ నామ్ పోర్టల్ నుంచి తొలగించడం జరుగుతుందని కమిషన్ దారులు గుర్తించి గమనించాలన్నారు.

నీటిని ఆదా చేద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

ఎల్ నినో ప్రభావంపై పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం

ఇంకుడు గుంతల ఏర్పాటు, విద్యుత్ పొదుపు తప్పనిసరి



చండూరు, నవంబర్ 3 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ఆధ్వర్యంలో 'ఎల్ నినో' ప్రభావాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని, ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చూడాలని కోరారు. భవనాలపై రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి సేకరణ వ్యవస్థ) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున, అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, ఏసీలను ఆపివేసి విద్యుత్‌ను కూడా ఆదా చేయాలని, నీటి పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ ఎల్‌నినో అంటే ఏమిటి, దానివల్ల వాతావరణంలో వచ్చే మార్పులు, వర్షపాతం, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల గురించి ప్రజలకు వివరించారు. ఇంటి నల్లాలు, పైప్‌లైన్లు, బహిరంగ కుళాయిల వద్ద నీటి లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. తాగునీటిని వాహనాలు కడగడానికి, రోడ్లు కడగడానికి వాడకుండా.. ఆ నీటిని మొక్కలు, తోటల పెంపకానికి వినియోగించాలని కోరారు. పట్టణ ప్రజలందరూ నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



అర్హులకుకే మోడల్ కాలనీ ఇండ్లు మంజూరు చేయాలి

మంత్రి ఉత్తమ్ సహకారంతో పట్టణ సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తా

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్ నవంబర్ 3 (మనం న్యూస్) : పట్టణంలో అర్హులకు మాత్రమే మోడల్ కాలనీలో ఇండ్లు మంజూరు చేయాలని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ కుమరియు కౌన్సిలర్లు తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రకటించిన 1434 మంది అర్హుల జాబితాతో పాటు అర్హుల జాబితాను కూడా విడుదల చేయడంపై చర్చించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులకు మాత్రమే ఇండ్లు మోడల్ కాలనీలో అందించాలని కోరారు. అర్హత కలిగిన వారికిమరో అవకాశం కల్పించాలని ఆర్డీవోను మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పాటుపడుతున్నారు. నిలువ నీడలేని పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మంత్రి కుమార్ రెడ్డి సహకారంతో పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి దొంతి రెడ్డి పద్మా రెడ్డి పులిచింతల వెంకటరెడ్డి జక్కుల మల్లయ్య యాదవ్ బెల్లంకొండ అమర్ గౌడ్ వల్లపు దాస్ కృష్ణ కోడి ఉపేందర్ యాదవ్ దగ్గుపాటి బాబురావు తదితరులు ఉన్నారు.

సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి : సూర్యాపేట,

నవంబర్ 03, మనం న్యూస్: సూర్యాపేట జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి వరికి రూ. 30 వేల, వాణిజ్య పంటలకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనం నందు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఎల్లావుల రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన మాట్లాడుతూ..... రాష్ట్రంలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు పంటలు చేతికొచ్చే సమయానికే తుఫాను వల్ల పంట చేతికి రాకుండా రైతులకు నష్టం కలిగించేలా ఉందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలుగా పెంచి రోజుకు కూలి 600 రూపాయలు చొప్పున పెంచి పనులు కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం మందులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కృత్రిమ బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని బియ్యం ధరను అదుపులో ఉంచాలని కరువు సమయంలో అధిక ధరలను నియంత్రించాలని తెలిపారు. కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నవంబర్ 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, ఎస్కే లత్తు, బద్దం కృష్ణారెడ్డి, హనుమంతరావు, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, ఎస్ కే సాయి బెల్లి పాల్గొన్నారు.



VBG-RAM G సిబ్బంది పనితీరుపై జెడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి సమీక్ష

PMAY ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా.. అధికారులకు పలు సూచనలు



బీబీనగర్: నవంబర్03, (మనం న్యూస్) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి సీహెచ్. శ్రీనివాస్ మంగళవారం పర్యటించా రు. ఈ సందర్భంగా VBG-RAM G సిబ్బంది పనితీరుపై సంబంధిత అధికారి వై. శ్రీనివాసరెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకం అమలు స్థితిని, ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. పథకాల అమలులో సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయానికి చెందిన ఈసీ, టీఏలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



నీటి సంరక్షణపై గ్రీన్‌గ్రోవ్

విద్యార్థుల అవగాహన ర్యాలీ

చౌటుప్పల్, నవంబర్ 3(మనం న్యూస్) : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు నీటి సంరక్షణపై మంగళవారం పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్ల కార్డులు చేతబూని నినాదాలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు నీటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదని తెలిపారు. ఒక్క చుక్క నీటిని కూడా వృధా చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, అవసరమైనంత వరకే వాడుకోవాలని సూచించారు. రాబోయే వేసవిలో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇప్పటి నుండే నీటిని పొదుపుచేయడం అలవాటుగా మార్చుకోవాలని పేర్కొన్నారు. పట్టణకేంద్రంలోని అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థుల చొరవ చూసి పట్టణ ప్రజలు, అగ్నిమాపక పోలీసు అధికారులు ఆనందం వ్యక్తంచేశారు. ప్రతి ఇంటికి వెళ్లి నీటి సంరక్షణపై అవగాహన కల్పించిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌గ్రోవ్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ సాదుపల్లి లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆపదలో అండగా బీఎల్ఆర్ ఈశ్వర బంధం ఫౌండేషన్

మానవతా సేవలో ముందుంటూ మృతురాలి కుటుంబానికి బాసట

అంత్యక్రియలకు హాజరైన వందమంది బంధుమిత్రులకు భోజన వసతి ఏర్పాటు



మాడుగులపల్లి నవంబర్ 3 (మనం న్యూస్) : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఎల్ఆర్ ఈశ్వర బంధం ఫౌండేషన్ మరోసారి తన మానవతా సేవా గుణాన్ని చాటుకుంది. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగరాల మరియమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునగాల రామచంద్రారెడ్డి చొరవతో, బీఎల్ఆర్ ఈశ్వర బంధం ఫౌండేషన్ ద్వారా మృతురాలి కుటుంబానికి అండగా నిలిచారు. ఫౌండేషన్ తరఫున మృతురాలి అంత్యక్రియలకు హాజరైన సుమారు వందమంది బంధుమిత్రులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు దుఃఖంలో ఉన్న సమయంలో వారి బాధ్యతను పంచుకుంటూ, బంధుమిత్రులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా ఫౌండేషన్ తన సేవాభావాన్ని చాటిచెప్పింది. కేవలం మాటలకే పరిమితం కాకుండా, అవసరమైన సమయంలో చేతల ద్వారా సహాయం అందించడమే లక్ష్యంగా బీఎల్ఆర్ ఈశ్వర బంధం ఫౌండేషన్ పనిచేస్తోందని పలువురు అభినందించారు. ఈ సహాయానికి మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షుడు ఒంటెపాక వినయ్, వార్డు మెంబర్ బొంగరాల నరేష్, బొంగరాల వేణు, ఒంటెపాక విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో కనువిందు చేసిన నీలి వర్ణం

తిరుమలగిరి. నవంబర్ 03 (మనం న్యూస్) : మంగళవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఆకాశం ఒక్కసారిగా రంగులు మార్చుకుని ప్రకృతి ప్రేమికులను కనువిందు చేసింది. తిరుమలగిరి మండల పరిసర ప్రాంతంలో చీకటి ముసురుకుంటున్న వేళ నీలం, ఎరుపు రంగుల మేళవింపుతో ఆకాశం అద్భుతమైన అందాన్ని సంతరించుకుంది. ఆకాశమంతా పరుచుకున్న రంగురంగుల మేఘాలు చూపరులను కట్టిపడేశాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆకాశ దృశ్యాలను వాతావరణ మార్పులకు సంకేతాలుగా భావించడం ఆనవాయితీ. ముఖ్యంగా వర్షాకాలంలో ఆకాశం రంగులను, మేఘాల కదలికలను పరిశీలిస్తూ రానున్న వర్షాల తీరును రైతులు తమ అనుభవం, పూర్వీకుల నుంచి వస్తున్న నానుడుల ఆధారంగా అంచనా వేస్తుంటారు. ప్రకృతి సోయగాల మధ్య ఆవిష్కృతమైన ఈ అరుదైన దృశ్యం సాయంత్రపు ఆకాశానికి కొత్త శోభను తీసుకొచ్చింది.



రైతుకు గిట్టుబాటు లేదు.. వినియోగదారుడికి ధరల పోటు!

ఎల్‌నినో ప్రభావం రాకముందే నిత్యావసరాల ధరలకు రెక్కలు

దేవరకొండ నియోజకవర్గంలో ఆకాశాన్నంటుతున్న బియ్యం, పప్పుల ధరలు

పంట మార్కెట్‌కు రాకముందే ధరల పెరుగుదల.. వ్యాపారుల తీరుపై ప్రజల్లో అనుమానాలు

ధరల నియంత్రణలో పౌరసరఫరాల శాఖ జోక్యం చేసుకోవాలని డిమాండ్



దేవరకొండ నవంబర్3(మనం న్యూస్) : రైతు కష్టపడి పంట పండించినా గిట్టుబాటు ధర దక్కడం లేదు.. అదే పంటతో తయారైన బియ్యం కొనుగోలు చేయాలంటే సామాన్య వినియోగదారుడికి మాత్రం అధిక ధరల భారం తప్పడం లేదు. ఈ విచిత్ర పరిస్థితి దేవరకొండ నియోజకవర్గంలో నెలకొంది. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడతాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఆ ప్రభావం పూర్తిస్థాయిలో కనిపించకముందే బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, విద్యుత్ బిల్లులు, ఇతర ఖర్చులతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ ధరల పెరుగుదల అదనపు భారంగా మారింది. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, భవిష్యత్తులో పంట దిగుబడులపై నెలకొన్న అనిశ్చితిని ముందుగానే పరిగణనలోకి తీసుకుని కొందరు వ్యాపారులు ధరలు పెంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలు ఇంకా పూర్తిస్థాయిలో మార్కెట్‌లోకి రాకముందే బియ్యం ధరలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కొత్త పంట చేతికి రాకముందే పాత నిల్వల బియ్యానికి ధరలు పెరగడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రైతు దగ్గర ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఒక ధర, అదే ధాన్యం బియ్యంగా మారి వినియోగదారుడి చేతికి చేరే సమయానికి మరో ధర ఉండటంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

రైతుకు నష్టం.. మధ్యవర్తులకు లాభమా?

రైతు పండించిన పంటకు ఆశించిన ధర లభించకపోవడం, వినియోగదారుడు మాత్రం అధిక ధర చెల్లించి కొనుగోలు చేయాల్సి రావడం మధ్యలో ఉన్న మార్కెటింగ్ వ్యవస్థపై అనేక సందేహాలకు తావిస్తోంది. రైతులకు, వినియోగదారులకు మధ్య ఉన్న దళారులు, మధ్యవర్తులు మాత్రమే లాభపడుతున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎల్‌నినో ప్రభావం పేరుతో ముందుగానే ధరలు పెంచుతున్నారా? లేక నిజంగానే సరఫరాలో కొరత ఏర్పడిందా? అన్నది అధికారులు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది.

ధరల నియంత్రణపై అధికారుల పర్యవేక్షణ ఏది?

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేవరకొండ నియోజకవర్గంలోని రైస్ మిల్లులు, హోల్‌సేల్ వ్యాపార కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి బియ్యం నిల్వలు, సరఫరా, విక్రయ ధరలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారా? అక్రమ నిల్వలకు పాల్పడుతున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పుడే ఇలా ఉంటే.. రేపటి పరిస్థితి ఏమిటి?

ఎల్‌నినో ప్రభావం పూర్తిస్థాయిలో కనిపించకముందే నిత్యావసర సరుకుల ధరలు ఈ స్థాయిలో పెరిగితే, భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటల దిగుబడులు తగ్గితే సామాన్యుల పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వినియోగదారుడికి అందుబాటు ధరల్లో నిత్యావసర సరుకులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి ధరల పెరుగుదలకు గల కారణాలను పరిశీలించి, మార్కెట్‌పై నిరంతర పర్యవేక్షణ చేపట్టి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని దేవరకొండ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్

చౌటుప్పల్, నవంబర్ 3(మనం న్యూస్) : విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య పరీక్షలు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



అందజేసి అవసరమైన వారికి మల్లేష్‌గౌడ్ మందులు, కంటి అద్దాలు పంపిణీచేశారు. 80వేల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు డి.వెంకటేశం, పాఠశాల చైర్మన్ పి.లక్ష్మీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండు, నాయకులు దొడ్ల శెట్టయ్యగౌడ్, మల్లేశం, ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణచారి, బత్తుల దశరథ, దివీస్ ప్రతినిధులు బి.గోపి, జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాచకొండ ఎత్తిపోతల పథకంతోనే
నారాయణపురం మండలానికి శాశ్వత సాగునీరు

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.సాగర్

చౌటుప్పల్, నవంబర్ 3(మనం న్యూస్) : రాచకొండ ఎత్తిపోతల పథకంతోనే నారాయణపురం మండలానికి శాశ్వత సాగునీరు లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.సాగర్ తెలిపారు. రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సంస్థాన్‌నారాయణపురం మండలానికి శాశ్వత సాగునీరు అందించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) సంస్థాన్‌నారాయణపురం మండలపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపాదయాత్ర ఆదివారం మర్రిగూడ మండలం చర్లగూడెం, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ప్రారంభమై మూడు రోజులపాటు కొనసాగి మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుంది. సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యపర్చుతూ ముందుకుసాగారు. ఈ నేపథ్యంలో రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేసి మండలానికి శాశ్వత సాగునీటి సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్‌చేశారు. ప్రాజెక్టు అమలుతో సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతోపాటు తాగునీటి



అవసరాలు కూడా తీరుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసి రాచకొండ ప్రాంతానికి సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు, నీళ్లు, నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లించకుండా స్థానిక ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రాచకొండ ఎత్తిపోతల పథకం సాధనే లక్ష్యంగా నారాయణపురం మండలంతోపాటు చౌటుప్పల్, మర్రిగూడ, చండూరు మండలాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో భాగస్వాములయ్యారు. మూడు రోజులపాటు 75 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రకు గ్రామగ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పాదయాత్ర బృందంలో సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, మల్లేపల్లి లలిత, గుంటోజు శ్రీనివాస్‌చారి, అయితరాజు గాలయ్య, ఆరుట్ల రాజు, కేసాని కృష్ణ, గుండు జంగయ్య, ఉప్పలపల్లి బాలకృష్ణ, కుకుడాల మంగమ్మ, వెలిజాల సుందరయ్య, దోడ భరత్‌రెడ్డి, దొంతగోని శంకరయ్య, జెనిగల యాదయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రైతుసంఘం రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్, నాయకులు దోనూరి నర్సిరెడ్డి, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, దొంతగాని పెద్దులు, పిట్ట రాములు, చింతకాయల నర్సింహా, చాపల మారయ్య, తుమ్మల నర్సిరెడ్డి, ఎమ్‌డి.పాషా, రాగీరు కిష్టయ్య, కోట రామచంద్రారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, దుబ్బాక జంగయ్య, చీరిక అలివేలు, సంజీవరెడ్డి, ఆదిమూలం నందీశ్వర్, తొర్పునూరి మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.





స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవ

అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆది మధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.



నిరుద్యోగులకు ఉద్యోగావకాశాల కల్పన మంచి పరిణామం

డీఎస్పీ శివరాం రెడ్డి



నల్లగొండ-నవంబర్ 3, (మన ప్రతినిధి) : నిరుద్యోగులకు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి పరిణామమని నల్లగొండ ఉప పోలీసు అధికారి కొలను శివ రాం రెడ్డి అన్నారు. స్థానిక నాగార్జున ప్రభుత్వ పట్టభద్ర కళాశాలలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్ర సదస్సు మందిరంలో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పొట్టిపాక నాగరాజు అధ్యక్షతన జరిగిన భారీ ఉపాధి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప పోలీసు అధికారి మాట్లాడుతూ నిరుద్యోగులు అధైర్యపడకుండా, చెడు వ్యసనాలకు, సులభంగా డబ్బు సంపాదించే అలవాట్లకు బానిస కాకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడి తమ కలలను సాకారం చేసుకుంటూ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వందల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వివిధ పరిశ్రమలతో ఉపాధి మేళా నిర్వహించడం అభినందనీయమని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. పట్టభద్ర కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య డాక్టర్ ఎస్.ఉపేందర్, రెండవ పట్టణ ప్రాంత ఉప తనిఖీదారు సైదా బాబు, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, పరిశ్రమల మానవ వనరుల నిర్వాహకులు శ్రీనివాస్, సంస్థ నిర్వాహకులు మూర్తి, ప్రతినిధులు తరాల నరేష్, తోగిటి అనుదీప్, నల్ల మధు, కట్ట హరి బాబు, నాంపల్లి మధు, తోనుకునూరి సన్నీ, కొవూరు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన గోలి పింగల్ రెడ్డి, శ్యామ్ గౌడ్

బీబీనగర్, నవంబర్ 3, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళవారం సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో లైన్‌మెన్ మృతి

నివాళులర్పించిన అధికారులు యూనియన్ నాయకులు తోటి ఉద్యోగులు



పెన్ పహాడ్ నవంబర్ 03 (మనం న్యూస్): మండలంలోని లింగాల, ధూపహాడ్ గ్రామాల్లో విద్యుత్తు లైన్మెన్గా విధులు నిర్వహిస్తున్న చీదేళ్ల గ్రామానికి చెందిన వేల్పుల గురవయ్య (42)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు ఆయన మృతి పట్ల స్థానిక సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురవయ్య విధులను అంకితభావంతో నిర్వహించే వారిని పలువురి అధికారుల మన్ననలు పొందారున్నారు మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు నివాళులర్పించిన వారిలో విద్యుత్ ఏఈ శ్రీనివాస్, వివిధ యూనియన్ల నాయకులు పాల్వాయి నాగయ్య, చేనగాని బ్రహ్మయ్య, చినపంగి తిరపయ్య, పిన్నని మల్లికార్జున రావు, విశ్వనాథ చారి, సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గుర్రం అమృత రెడ్డి, జూలకంటి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి, తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి

భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్): భువనగిరి మండలంలోని రెడ్డి నాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు భూక్యా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో 50 మంది కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ భూక్య రఘునాయక్, ఒకటో వార్డ్ మెంబర్ భూక్య బుజ్జి, వివిధ పార్టీలకు చెందిన కునూసోతు శివలాల్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ భూక్య రఘునాయక్, నాయకులు ధారావత్ బిచ్చు నాయక్, భూక్య గణేష్, శ్రీకాంత్ రాజు వాసు, భూక్య సిద్దు భూక్య లింగ్యతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, పిఏస్ఎస్ మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కా రాఘవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, అంకర్ల మురళి మాజీ సర్పంచ్ గోపి నాయక్ రెడ్డి నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ నరేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కునూసోతు నరేష్ నాయక్ వార్డు సభ్యులు దారావత్ రవి, భూక్య వెంకటేష్, దారావత్ రాములు, దారావత్ రాంజీ, శ్రవణ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఇన్నర్ వీల్ క్లబ్, శ్రీ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

విద్యార్థులకు టూత్ పేస్ట్, పెన్నుల పంపిణీ

దంతాల సంరక్షణపై అవగాహన కల్పించిన డెంటల్ సర్జన్ డాక్టర్ ఆశ్లేష

భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి మరియు శ్రీ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో చావా ఫౌండేషన్ సహకారంతో యాదగిరిగుట్ట బాలుర హై స్కూల్ నందు మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ దంత వైద్య శిబిరంలో డెంటల్ సర్జన్ డాక్టర్ ఆశ్లేషచే 161 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, ప్రెసిడెంట్ స్వాతి ఆధ్వర్యంలో విద్యార్థులకు టూత్ పేస్ట్ మరియు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్లేష విద్యార్థులకు దంతాలపై అవగాహన మరియు దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులకు ఇటువంటి ఉచిత దంత పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం చాలా సంతోషదాయకమని స్కూల్ ప్రిన్సిపల్ శరత్ యామిని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో టీచర్లు నాగమణి, రాధిక మరియు సభ్యులు కళ్యాణి, వరలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభకు ప్రోత్సాహకం.. పల్లవికి ఆర్థిక సాయం

సూర్యాపేట నవంబర్ 03 (మనం ప్రతినిధి) : అండర్ 17 ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా కేంద్రం కుడకుడకు చెందిన మనిమిద్దె రామకృష్ణ-రమాదేవి కూతురు పల్లవి జడ్పీహెచ్ఎస్ కుడకుడలో చదువుతూ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి వీరభద్రస్వామి దేవాలయం వద్ద జరిగిన సమావేశంలో క్రీడాకారిణి పల్లవికి శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 50 వేల నగదును అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ... చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న పల్లవిని ప్రోత్సహించేందుకు తమ వంతుగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ క్రీడల్లో రాణించి సూర్యాపేటకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఊర రామ్మూర్తి-గాయత్రి యాదవ్ లు రూ. 10 వేలు, బీసీ సంఘం నాయకులు వట్టె జానయ్య యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మర్యాద సైదులు, పోలెబోయిన నర్సయ్య యాదవ్, సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, బయ్య నారాయణ, సుంకరబోయిన రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.





మెట్ట పంటలను సాగు చేసుకోవాలి

వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డి నరేష్

పెన్ పహాడ్ నవంబర్ 03 (మనం న్యూస్): వర్ష బావ పరిస్థితుల వల్ల నీటి లభ్యత తగ్గుతుందని దీనికి అనుగుణంగా వేసవిలో మెట్ట పంటలను సాగు చేసుకోవాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డి. నరేష్ సూచించారు మంగళవారం అన్నారం బ్రిడ్జి గ్రామంలో రైతులకు నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ లో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరిగేవకాశం ఉందని తెలిపారు నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని నీటి వనరులు పరిమితంగా ఉన్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు అందువల్ల నీటి వనరులను సంరక్షించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు పెసర, మినుము, బొబ్బెర, శనగ వేరుశనగ, వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం,నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం,జీవ ఆధారిత ఇన్‌పుట్‌లను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని రైతులకు వివరించారు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయడం వల్ల పంట మధ్యలో నీటి కొరత ఏర్పడి దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు పంట మార్పిడి విధానాన్ని పాటించడం భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా నేల సారవంతతను కాపాడుకోవచ్చని వివరించారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరి రామారావు, ఏ ఈ ఓ శ్రావణి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ, కార్యదర్శి గీత, వెంకటేశ్వర్లు,నాగయ్య ,రవి,కటకం వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.



ఉజ్వల లేడీస్ శారీ సెంటర్ ప్రారంభం

ప్రారంభించిన కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్

రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు

దేవరకొండ, నవంబర్ 3(మనం న్యూస్) : హైదరాబాద్‌లోని టీకేఆర్ కమాన్ రోడ్, నందనవనం, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఉజ్వల లేడీస్ శారీ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ.. ఉజ్వల లేడీస్ శారీ సెంటర్ యాజమాన్యం చేపూరి రమణ, చంద్రశేఖర్‌లను అభినందించారు. మహిళలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చీరలు, డ్రెస్ మెటీరియల్స్ అందించాలనే లక్ష్యంతో నూతన వ్యాపార సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ మహిళా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఉజ్వల లేడీస్ శారీ సెంటర్ యాజమాన్యం చేపూరి రమణ, చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథి డాక్టర్ యేకుల రాజారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయిని చంద్రమౌళి, కాశీం, చేపూరి చెన్నయ్య, చేపూరి మురళి, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను విస్తరించాలి

ఐటీ టవర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు మరింత పెంచాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ –నవంబర్ 3 (మనం ప్రతినిధి) : దేశ నవనిర్మాణంలో నైపుణ్యం కలిగిన యువత కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ పట్టణంలోని ఐటీ టవర్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను, కంపెనీల పనితీరును పరిశీలించారు. తొలుత భవనంలోని పీఎం విశ్వకర్మ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ అందించారు? ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని? నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 500 మందికి శిక్షణ అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, నాగార్జున కళాశాల, ఇతర డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు పెద్ద సంఖ్యలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని చెప్పారు. విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణ పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అనంతరం ఐటీ టవర్ మేనేజర్ ఎన్. ప్రకాశ్ తో మాట్లాడుతూ ఐటీ టవర్‌లో ఎన్ని కంపెనీలు పనిచేస్తున్నాయి? వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు వెయ్యి కంపెనీలు ఉన్నట్లు మేనేజర్ వివరించగా, నిర్వహణ ఖర్చులు చెల్లించని సంస్థల నుంచి తప్పనిసరిగా మెయింటెనెన్స్ ఛార్జీలు వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. తదుపరి విజువల్ ఎఫెక్ట్స్, వీడియో ఎడిటింగ్ తరగతులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు? ఏఐ టూల్స్‌ను ఏ విధంగా వినియోగిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని, ఐటీ టవర్‌లోని సంస్థలు నిబంధనల ప్రకారం నిర్వహణ ఖర్చులు తప్పనిసరిగా చెల్లించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఐటీ టవర్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్. ప్రకాశం, ఇతర కంపెనీ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

దేవరకొండ ఖిల్లాలో అక్రమంగా నరికిన, కాలిపోయిన చెట్ల పరిశీలన

ఖిల్లా గుట్టకు కాపలాదారుడి నియామకానికి చర్యలు

పురావస్తు సంపదకు భద్రత కల్పిస్తాం: ఏడి నాగలక్ష్మి

మనం పేపర్ కథనానికి కదిలిన పురావస్తు శాఖ అధికారులు!



దేవరకొండ, నవంబర్ 3(మనం న్యూస్) : చారిత్రక దేవరకొండ ఖిల్లా గుట్టపై అక్రమార్కుల గొడ్డలివేటు, చెట్ల నరికివేత, కాలిపోయిన చెట్ల వ్యవహారంపై మనం న్యూస్ పేపర్‌లో అక్టోబర్ 30వ తేదీన ప్రచురించిన కథనానికి పురావస్తు శాఖ అధికారులు స్పందించారు. పత్రికలో వచ్చిన కథనాన్ని పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఈ మేరకు పురావస్తు శాఖ ఏడి నాగలక్ష్మి దేవరకొండ ఖిల్లా గుట్టను సందర్శించి, అక్రమంగా నరికివేసిన చెట్లతో పాటు కాలిపోయిన చెట్లను, చారిత్రక కోట్ల బావిని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖిల్లా గుట్టపై చోటుచేసుకున్న పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడి నాగలక్ష్మి మాట్లాడుతూ.. దేవరకొండ ఖిల్లా వంటి చారిత్రక ప్రదేశాల్లో భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖిల్లా గుట్టకు నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఉన్నతాధికారుల అనుమతితో ఒక కాపలాదారుడిని నియమించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. దేవరకొండ ప్రాంతంలోని పురావస్తు ప్రాధాన్యత కలిగిన చారిత్రక కట్టడాలు, వస్తువులను తమ శాఖ ఆధీనంలోకి తీసుకొని వాటికి తగిన భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు. చారిత్రక సంపదకు నష్టం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, శాఖ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పత్రిక కథనంతో అధికారుల్లో కదలిక!

చారిత్రక వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని, దేవరకొండ ఖిల్లా గుట్టపై అక్రమంగా చెట్ల నరికివేత, అగ్నిప్రమాద ఘటనలపై సమగ్ర పరిశీలన జరిపి బాధ్యులను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. కేవలం పర్యటనలు, హామీలకే పరిమితం కాకుండా ఖిల్లా గుట్టకు కాపలాదారుడి నియామకం, నిరంతర పర్యవేక్షణ, పురావస్తు సంపద పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మన న్యూస్ పత్రికలో ప్రచురితమైన కథనంతో పురావస్తు శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా చారిత్రక దేవరకొండ ఖిల్లాకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు అక్రమార్కుల బారి నుంచి చారిత్రక సంపదను కాపాడాలని కోరుతున్నారు.

ప్రజా రక్షణే పోలీస్ కర్తవ్యం

వర్షంలోనూ రహదారులపై విధులు

విస్తృత తనిఖీలు



సూర్యాపేట, నవంబర్ 3 (మనం ప్రతినిధి) : మురుసు తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వర్షాలు కురు-స్తున్నప్పటికీ సూర్యాపేట జిల్లా పోలీసులు ప్రజాభద్రత విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. వర్షం, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా రహదారులపై విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. వర్షం కురిసినా.. వాతావరణం ఎలా ఉన్నా.. ప్రజల రక్షణే మా బాధ్యత.. ప్రజాభద్రతే మా ప్రథమ కర్తవ్యం అనే సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు, భద్రతా తనిఖీలు చేపడుతున్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, కూడళ్లు, సరిహద్దు ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నేరస్తులు, అనుమానిత వ్యక్తుల సంచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా



జిల్లాలోకి అక్రమ వస్తువులు, నిషేధిత పదార్థాలు ప్రవేశించకుండా తనిఖీలు ముమ్మరం చేస్తున్నా రు. అదేవిధంగా వర్షాల కారణంగా రహదారులు జారుడుగా మారడం, రహదారులపై నీరు నిలవడం, వాహనాల నియంత్రణ కోల్పోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు.

ప్రజలకు పోలీసుల భరోసా

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు రక్షణగా ఉంటుందని పోలీసులు భరోసా కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ప్రకృతి ప్రతికూలించినా.. ప్రజల రక్షణ విషయంలో పోలీసులు వెనకడుగు వేయ-రనే సందేశాన్ని వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చాటిచెబుతున్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టండి

అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్



వనపర్తి నవంబర్ 4 (మనం ప్రతినిధి) : ప్రతి వర్షపు నీటి చుక్కను భూమిలో ఇంకేలా చూడాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్ సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీరు, బట్టలు ఉ తికిన, అంట్లు తోమిన నీటిని రోడ్డుపైకి కాకుండా ఇంకుడు గుంతలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఎల్ నీనో ప్రభావాన్ని అధిగమించేందుకు సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా మంగళవారం ఏదుల మండలం మాచుపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి అవగాహన కార్యక్రమానికి ఆయనతో పాటు డీఆర్డీఏ పిడి ఉ మాదేవి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిశాయని, కరువు లాంటి పరిస్థితిని తట్టుకోవడానికి నీటి పొదుపు, విద్యుత్ పొదుపు ఒక్కటే మార్గమన్నారు. ఇంకుడు గుంత ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 6,500 ఆర్థిక సహాయం అందిస్తోందని, రైతులు తమ పొలాల్లో ఫాం పాండ్ ఏర్పాటుకు రూ. 1.30 లక్షల సహాయంతో పాటు ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్మిస్తారని తెలిపారు. పశుగ్రాసం పెంపకానికి ఎకరాకు రూ. 14 వేల సహాయం, సబ్సిడీపై విత్తనాల పంపిణీ చేస్తున్నామన్నారు. జాబ్ కార్డుదారులంతా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేయాలని కోరారు. అనంతరం మాచుపల్లి శివారులో ఉ పాధి హామీ పథకం కింద ఏర్పాటు చేస్తున్న ఫాం పాండ్ ను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి కూలీ డబ్బులు సకాలంలో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి మైనార్టీలకు ఇవ్వాలి

ఎన్సీపీ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ. రఫిక్



నల్లగొండ, , నవంబర్ 3 (మనం న్యూస్) : తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవుల్లో ఒకదాన్ని మైనార్టీ వర్గానికి కేటాయించాలని ఎన్ సి పి జిల్లా అధ్యక్షులు ఎమ్మే రఫిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మైనార్టీలు రాజకీయంగా, ఆర్థికంగా తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన తమకు రావాల్సిన వాటా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు కాంగ్రెస్ వైపు నిలబడాలంటే, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని మైనార్టీకి ఇచ్చి అండగా ఉంటామని నిరూపించుకోవాలని సూచించారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయడం లేదు

ముఖ్యమంత్రికి ఫిర్యాదు



నల్లగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ కమిటీ పూర్తిగా విఫలమైందని పర్యావరణవేత్త జనార్దన్ రెడ్డి ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పూర్తి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకన్న గారే ఈ పరిణామానికి పూర్తి బాధ్యత వహించాలని జనార్దన్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ప్రతి ఫార్మా కంపెనీలో ఎఫ్లూయెంట్ ట్యాంకర్లు అక్రమంగా నిల్వ ఉంటున్నాయని, ఇటీవల దసరా పండుగ రోజు మల్కాపూర్ నుండి విజయవాడ హైవే పై అనేక లారీలు ఎఫ్లూయెంట్ ను రోడ్డుపై పారబోశాయని ఆయన తెలిపారు. ఇంతటి తీవ్రమైన ఘటన జరిగినా ఇప్పటి వరకు నల్గొండ జిల్లా ఉ మ్మడి ఈఈ గారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటో ప్రభుత్వం బయటపెట్టాలని జనార్దన్ రెడ్డి కోరారు.



ఆర్టీసీ అనువర్తనం ద్వారా టిక్కెట్టు బుకింగ్

ప్రయాణికులకు ఇక పడిగాపులు అవసరం లేదు

నల్లగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):నల్లగొండ నుండి దిల్‌సుఖ్‌నగర్ ప్రయాణించే ప్రయాణికులకు శుభవార్త.ఇకపై ప్రయాణికులు తమ టిక్కెట్టు కోసం టిక్కెట్టు కేంద్రం వద్ద వరుసలో నిలబడాల్సిన అవసరం లేదు. తెలంగాణ ఆర్టీసీ అనువర్తనాన్ని దింపుకొని, నేరుగా నడిచే బస్సుల టిక్కెట్లను ముందుగానే నమోదు చేసుకొని ప్రయాణించవచ్చు.ఈ అనువర్తనాన్ని మంగళవారం ఉప ప్రాంతీయ అధికారి (నిర్వహణ) మరియు నల్లగొండ గిడ్డంగి అధికారి ఘనంగా ప్రారంభించారు.

స్నేహమంటే ఇదేరా!

కొల్లాపూర్, నవంబర్ 3 (మనం న్యూస్): స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం కాదు.. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. ఈ మాటలను నిజం చేస్తూ కొల్లాపూర్ గాంధీ హైస్కూల్ 2001--2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల కుడికిళ్ల గ్రామానికి చెందిన మిత్రుడు ఎస్. అర్జున్ ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులందరూ తమకు తోచినంత డబ్బును జమ చేసి మంగళవారం అర్జున్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.